నాణ్యతకు తిలోదకాలు !

- నిర్మించిన కొద్దిరోజులకే బీటలు వారిన రోడ్డు
- కంకర తేలి, గుంతలమయం
- సీసీరోడ్డు వెంట నాణ్యతలేని ఒండ్రు మట్టి
- వానొస్తే రోడ్డుపై బురదతో ప్రమాదాలు


బీటలు వారి, గుంతలు పడిన రాఘవాపురం - రేవూరు బీటీ రోడ్డు


సీసీరోడ్డుకు ఇరుపక్కల నాణ్యతలేని ఒండ్రు మట్టి

మేళ్లచెరువు : మండలంలోని రాఘవాపురం నుంచి జగ్గుతండా మీదుగా రేవూరు మెయిన్ రోడ్డు వరకు నిర్మించిన బీటీరోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్డు బీటలు వారి కంకర తేలింది. అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయి. 3.5 కిలోమీటర్ల మేర దూరం గల ఈ రోడ్డును సుమారు రూ.3 కోట్ల నిధులతో నిర్మించారు. మే నెలలో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి జూన్ నెలలో రోడ్డుకు తారు వేశారు. రోడ్డు పనుల్లో నిబంధనలు పాటించకపోవడంతో రోడ్డు ధ్వంసమవుతోందని, వాహనాలు వెళ్తే కొద్ది రోజుల్లోనే రోడ్డు ఆనవాలు లేకుండా పోతుందని జగ్గుతండా ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఒండ్రు మట్టితో సరిపెట్టి..

అయితే కాంట్రాక్టర్ రోడ్డుపై కంకర పరిచాక రోలింగ్ చేయలేదని, నియమాలు పాటించకుండా ఇష్టానుసారం రోడ్డు వేసి ప్రజాధనం వృథా చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాణ్యతను పరిశీలించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పనుల్లో భాగంగా కొంత మేర సీసీ రోడ్డు వేసినా నాణ్యత లేదని, కల్వర్టులు, లైనింగ్ పనుల పరిస్థితి కూడా అలాగే ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే రాఘవాపురం గ్రామం వద్ద రోడ్డు పక్కన ఎర్రమట్టి పోయాల్సి ఉండగా పొలాల్లోని ఒండ్రు మట్టి పోయడంతో కొద్ది పాటి వాన జల్లు పడినా రోడ్డు పైకి బురద చేరి బైక్, వాహనాలు జారిపోతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు రోడ్డును పరిశీలించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, రోడ్డు దెబ్బతిన్న వద్ద తిరిగి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించలేదు



"నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి. ధ్వంసమైన రోడ్డు పరిశీలించి నాణ్యతతో మరమ్మతులు చేపట్టాలి.

– దేవనబోయిన రాంబాబు, రాఘవాపురం

వానొస్తే రోడ్డు బురదమయం



"రాఘవాపురంలో నిర్మించిన కొత్త సీసీ రోడ్డు పక్కన మార్జిన్‌లో ఒండ్రు మట్టి పోయడంతో కొద్దిపాటి వాన జల్లు పడినా రోడ్డుపై బురద చేరి బైక్‌లు, వాహనాలు జారిపోతున్నాయి. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

– మామిడి లక్ష్మయ్య, రాఘవాపురం

‘ఉపాధి’లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

- జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష


ప్రజావేదికలో పాల్గొన్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, అధికారులు

గరిడేపల్లి : ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జెడ్పీ డిప్యూటీ సీఈవో శిరీష అన్నారు. మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై శనివారం గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆమె మాట్లాడారు. మండలంలో 2024– 25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 817 పనులు చేయించినట్లు తెలిపారు. ఈ పనులకు రూ.8 కోట్ల 94 లక్షల 9వేల 833ను ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. వీటిలో కూలీలకు రూ.8 కోట్ల 38 లక్షల 88వేల 56ల, 55 లక్షల 51వేల రూపాయలను 777ను మెటీరియల్ కోసం కేటాయించినట్లు తెలిపారు. ఉపాధి సిబ్బంది క్షేత్రస్థాయిలో పనులను పారదర్శకంగా చేయించాలన్నారు. మండల వ్యాప్తంగా గల 32 గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి పనుల్లో జరిగిన అవకతవకలకు రూ. 53వేల జరిమానా విధించినట్లు, రూ. 5,30019 రికవరికి ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంప్రసాద్, ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ ఇబ్రహీం, సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆశారాణి, ఏపీఓ సురేష్, ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ సంబరం


తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

గరిడేపల్లి : మండలంలోని సీత్లా తండాలో గిరిజనులు శనివారం తీజ్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆడిపాడారు. వర్షాలు బాగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, తండాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని పశువులను ఎలాంటి వ్యాధులు సోకొద్దని పూజలు చేశారు. యవతులు మొలకెత్తిన గోధుమ నారు బుట్టలను తలపై పెట్టుకొని గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గిరిజన యువతులు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మెకానిక్ కుటుంబానికి యూనియన్ చేయూత


ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలో ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తున్న రెబ్బ కృష్ణ గత వారం గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం ఆటోమొబైల్స్ మెకానికల్ యూనియన్ నాయకులు కృష్ణ కూతురు పేరిట రూ.50 వేలను బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.అనిల్ కుమార్, ఉపేందర్, వెంకన్న, రాంబాబు, నరేష్, లక్ష్మీనారాయణ, నరసింహారావు, శ్రీను, రాము, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత


కళాశాల ఆవరణలో పిచ్చిచెట్లు తొలగిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

నడిగూడెం : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని పిచ్చి చెట్లను విద్యార్థులు, అధ్యాపకులు తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్.జానిపాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మఠంపల్లి ఎంపీడీఓగా వెంకటాచారి


బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటాచారి

మఠంపల్లి : మఠంపల్లి మండల పరిషత్ కార్యాలయ నూతన ఎంపీడీఓగా వెంకటాచారి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వనపర్తి నుంచి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడి ఎంపీఓ జగదీష్‌కుమార్.. ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించారు.

షీటీమ్, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన

మునగాల : మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు శనివారం షీటీమ్స్, సైబర్ నేరాలపై కోదాడ షీటీమ్ ఎస్ఐ మాధురి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైన ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే సూర్యాపేట షీటీమ్ ఫోన్ నంబర్ 87126 86056కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి సునీతా రాణి, మహిళా కానిస్టేబుళ్లు సాయిజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలి

కోదాడరూరల్ : వనమహోత్సవం ప్రారంభం నాటికి నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ ఇస్సాక్ హుస్సేన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తొగర్రాయిలో నర్సరీ, ఇంకుడు గుంతలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లోనూ ఇంకుడు గుంతలు తీయాలన్నారు. ఏపీఓ తానియా, కార్యదర్శి అవినాష్ తదితరులు ఉన్నారు.

మహిళలు సురక్షితంగా ఉంటేనే దేశం సుభిక్షం

నేరేడుచర్ల : మహిళలు సురక్షితంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఇంపాక్ట్ ట్రైనర్, బాల సురక్ష వలంటీర్ వీరవల్లి శ్రీలత అన్నారు. శనివారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ‘సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్’అనే అంశంపై అవగాహన కల్పించారు. బాలికలకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైతే 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి రక్షణ పొందాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు సరస్వతి, అశ్రున్ తదితరులు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మునగాల : సూర్యాపేట జిల్ల కేంద్రంలో ఈనెల 22, 23, 24 తేదీల్లో నిర్వహించబోయే కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు కోరారు. శనివారం మునగాల మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయన శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు.

అమరుల త్యాగాలు వృథా కావు

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి


రామస్వామి పాడె మోస్తున్న జూలకంటి రంగారెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి

గరిడేపల్లి : అమరుల త్యాగాలు వృథా కావని, ప్రజాసేవ చేసిన నాయకులను చరిత్ర ఎన్నడూ మరువదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని రాయినిగూడెం గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి రాచమల్ల రామస్వామి ఎనలేని సేవ చేశాడని తెలిపారు. పార్టీ ఈ ప్రాంతంలో ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని అన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరపు పాండు, ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, షేక్ యాకూబ్, అనంత ప్రకాష్, సైదులు, బ్రహ్మం, హుస్సేన్, బాలునాయక్, శ్రీను, తుమ్మల సైదులు, భిక్షం, సుధాకర్, మండవ సైదులు, పాశం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి


జీపీ కార్మికుల మహాసభలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు

మునగాల : గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు కోరారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మండల ద్వితీయ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీఓ నంబర్ 51ను సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎల్.నాగార్జున, కార్యదర్శిగా ఎం.వెంకన్న, కోశాధికారిగా డి.రవికుమర్, ఉపాధ్యక్షులుగా రేణుక, ముత్తయ్య, సహాయ కార్యదర్శులుగా పరుశరాములు, ఎస్.నాగరాజు, వి.వెంకటేశ్వర్లుతో పాటు మరో 21 మందితో మండల కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు సొంపంగు రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూర సవరాజ్యం, హమాలీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు అనంతు మైసయ్య గౌడ్ పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జి భవ్య


సదస్సులో మాట్లాడుతున్న జడ్జి భవ్య

కోదాడరూరల్ : మహిళల రక్షణ చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ సడ్జి కె.భవ్య అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని కోర్టులో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు తమ హక్కుల కోసం, తమకు జరుగుతున్న అన్యాయాలపై చట్టాలను రక్షణగా ఉపయోగించుకోవాలన్నారు. గృహహింసకు గురైతే కేసు వేసి న్యాయం కోసం పోరాడవచ్చని తెలిపారు. అనంతరం మొదటి అదనపు జడ్జి ఎండి.ఉమర్ మాట్లాడుతూ.. భారతీయ కుటుంబ వ్యవస్థ బలమైనదని, దానిని కాపాడుకుంటూ వెళ్లాలన్నారు. కార్యక్రమంలో రెండవ అదనపు జడ్జి జకీయా సుల్తానా, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, గట్ల నర్సింహారావు, వెంకటేశ్వర్లు, నవీన్‌కుమార్, శరత్‌కుమార్, అవుల మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో బోనాల పండుగ


కోదాడ : ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో బోనాల వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు


గరిడేపల్లి : నాలెడ్జ్ పాఠశాలలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని పెరల్స్ ఫినిటీ స్కూల్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థులు బోనాల పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు బోనాలతో వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆటపాటలతో అలరించారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోదాడ : పట్టణంలోని ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ ఆవరణలో శనివారం బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలు ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. చిన్నారులు పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామంలో గల నాలెడ్జ్ పాఠశాలలో శనివారం బోనాల వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలు ఎత్తుకున్నారు. అమ్మవారు, పోతరాజుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శైలజప్రతాప్, నారాయణమ్మ, ఉపాధ్యాయులు స్వాతి, సోని, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలి

హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని బీసీ భవన్‌లో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. యువజన శక్తిని దేశానికి ఉపయోగపడేలా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వారికి సరైన దిశానిర్దేశం చేయాలని కోరారు. అనంతరం పట్టణంలోని 25వ వార్డు ఆ సంఘం యూత్ అధ్యక్షుడిగా పిల్లి శివను, 28వ వార్డు అధ్యక్షుడిగా మేకల సైదయ్యను, పట్టణ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా రావినూతల ఇందిరమ్మను, పట్టణ మహిళా విభాగం 8వ వార్డు అధ్యక్షురాలిగా శిరంశెట్టి కళావతిని నియమిస్తూ నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బి.గోవిందరావు, జి.దీప, జి.అంజి, నరసింహచారి, కె.వెంకటేశ్వర్లు, మధు, కృష్ణ, శ్రీనివాస్, శివ, హనీఫ్, బ్రహ్మచారి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డా నారాయణరావు జీవితం ఆదర్శనీయం


హుజూర్‌నగర్ : దొడ్డా నారాయణరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : సాయుధ పోరాటం నుంచి సర్పంచ్, ఎంపీపీగా పనిచేసిన సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు జీవితం ఆదర్శనీయమని పార్టీ నాయకులు అన్నారు. చిలుకూరులో ఇటీవల మృతి చెందిన దొడ్డా నారాయణరావు చిత్రపటానికి శనివారం హుజూర్‌నగర్‌ని సీపీఐ కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు యల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, కొప్పోజు సూర్యనారాయణ, జె.రమేష్, డి.సత్యనారాయణ, మామిడి వెంకయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, సైదులు, వెంకన్న, నరసయ్య, వాసుదేవరావు, రమణ పాల్గొన్నారు.

నారాయణరావు మృతి తీరని లోటు

గరిడేపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత దొడ్డా నారాయణరావు మృతి వామపక్షాలకు, సీపీఐకే కాకుండా ప్రజాస్వామ్య వాదులందరికీ తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని రంగాపురం గ్రామంలో నిర్వహించిన దొడ్డా నారాయణరావు సంతాప సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సహాయ కార్యదర్శి పోటు పూర్ణచంద్రరావు, కృష్ణబాబు, సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మామిడి శ్రీను, కిరణ్, అశోక్, బాలశౌరి, శ్రీను, సుందరయ్య, మట్టయ్య, అనిల్, సాయిలు, నాగయ్య, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

‘దొడ్డా’ జీవితం నేటి తరానికి ఆదర్శం

కోదాడరూరల్ : స్వాతంత్య్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన దొడ్డా నారాయణరావు సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు లతీఫ్, బత్తినేని హనుమంతరావు, పైడిమర్రి వెంకటనారాయణ, జానీ, శ్రీనివాస్, లింగయ్య, సైదులు, పార్వతి, అంజమ్మ, మోసిన్ ఉన్నారు.

మానవతా విలువులకు నిలువుటద్దాం ‘దొడ్డా’

నేరేడుచర్ల : మనవతా విలువలకు నిలువుటద్దం దొడ్డా నారాయణరావు అని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శనివారం నేరేడుచర్లలో దొడ్డా నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, యల్లబోయిన సింహాంద్రి, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, వెంకట్, ఊదర వెంకన్న, భరత్, కళమ్మ, వాసు తదితరులు ఉన్నారు.

వానరానికి అంత్యక్రియలు

మఠంపల్లి : మండలంలోని బోడబండతండాలో శనివారం వానరం మృతి చెందింది. దీంతో ప్రజాప్రతినిధులు, గిరిజనులు వానరానికి సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, రాజునాయక్, బోడ్కా బాబునాయక్, నాగునాయక్, సాయినాయక్, మంచ్యానాయక్, వస్యానాయక్, రమేష్, బాలకృష్ణ, తావూనాయక్, సుక్కోనాయక్, తదితరులు పాల్గొన్నారు.

రామయ్య మృతి బాధాకరం


రామయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న చల్లా శ్రీలతారెడ్డి

మునగాల : మండలంలోని వెంకట్రాంపురంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మైలార్‌శెట్టి నాగేశ్వరరావు తండ్రి మైలార్‌శెట్టి రామయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందారు. శనివారం గ్రామంలో నిర్వహించిన రామయ్య దశదినకర్మకు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి హాజరై రామయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రామయ్య మృతి బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కోదాడరూరల్ : పట్టణంలో 11 కేవీ లైన్ మరమ్మతులు చేపడుతున్నందున శ్రీరంగాపురం, గణేష్‌నగర్, అశోక్‌నగర్, డేగ బాబు ఫంక్షన్ హాల్ ఏరియాలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గోరింటాకు వేడుక


గోరింటాకు వేడుకలో పాల్గొన్న మహిళలు

గరిడేపల్లి : ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గరిడేపల్లి మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో మహిళలు శనివారం గోరింటాకు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు గోరింటాకు నూరి చేతులకు అలంకరించుకున్నారు.

గీత కార్మికుడి మృతి బాధాకరం

హుజూర్‌నగర్ : పాలకవీడు మండలం కోమటికుంట గ్రామ కల్లు గీత సొసైటీ అధ్యక్షుడు, గీత కార్మికుడు రాతికింది లింగయ్య గౌడ్ మృతి బాధాకరమని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో లింగయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. హైకోర్టు అడ్వకేట్ వి.అంజయ్య గౌడ్, నాయకులు సుబ్బు, భిక్షం, సైదులు, సంజీవ్, శ్రీనివాస్, కార్తీక్, వెంకయ్య ఉన్నారు.

21న చిలుకూరులో ‘దొడ్డా’ సంతాప సభ


చిలుకూరు : మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

చిలుకూరు : స్వాతంత్య్ర సమరయోధుడు, మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు సంతాప సభను ఈ నెల 21వ తేదీన చిలుకూరులోని సీపీఐ భవన్ వద్ద నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ భవన్‌లో దొడ్డా నారాయణరావు సంతాప సభపై నిర్వహించిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి సాహెబ్ అలీ, పార్టీ జిల్లా, మండల నాయకులు చేపూరి కొండలు, కాంపాటి వెంకటయ్య, రెమిడాల రాజు, పిల్లుట్ల కనకయ్య, కస్తూరి సైదులు, దొడ్డా నాగేశ్వరరావు, మలయ్య, తాళ్లూరి చిన మల్లయ్య, ఉద్దండు నారాయణ, బాలేబోయిన రాంబాబు, సిరాపురపు శ్రీనివాస్‌రావు, సుల్తాన్ వెంకటేశ్వర్లు, అలివేలు, కస్తూరి సత్యం, మాదారపు కొండలు, కనకరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

‘దొడ్డా’ సంతాప సభను జయప్రదం చేయాలి

మఠంపల్లి : చిలుకూరులో ఈనెల 21 నిర్వహించబోయే దొడ్డా నారాయణరావు సంతాప సభను జయప్రదం చేయాలని సీపీఐ మఠంపల్లి మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య కోరారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సీనియర్ నాయకులు దాశరథి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లాల్యానాయక్ ఉన్నారు.

ఒకేసారి వీఆర్‌లో ముగ్గురు ఎస్ఐలు

కోదాడ : కోదాడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ముగ్గురు సబ్ ఇన్‌స్పెక్టర్‌లను ఒకేసారి వేకెన్సీ రిజర్వ్ (వీఆర్)లో ఉంచడం చర్చనీయాంశంగా మారింది. డివిజన్ పరిధిలోని కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి, చిలుకూరు ఎస్ఐ రాంబాబు, మోతె ఎస్ఐ యాగవేందర్‌రెడ్డిలను వీఆర్‌లో ఉంచారు. నెల రోజుల క్రితం ఏపీ నుంచి అక్రమంగా ఇసుకను హైదరాబాద్‌కు తరలిస్తున్న లారీలను కోదాడ పట్టణ పోలీసులు పట్టుకున్నారు. కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు ఐదుగురు, చిలుకూరు స్టేషన్‌కు చెందిన ఒక హోం గార్డు ఇసుక తరలింపునకు సహకరిస్తున్నారని తేలడంతో వారిని ఎస్పీ బదిలీ చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు కోదాడ రూరల్ ఎస్ఐ, చిలుకూరు ఎస్ఐలను వీఆర్‌లో ఉంచినట్లు సమాచారం. ఇక మోతె ఎస్ఐ పలు సివిల్ వివాదాల్లో తల దూర్చడంతో పాటు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసే విషయంలో విఫలం కావడంతో ఆయనను కూడా వీఆర్‌లో ఉంచినట్లు తెలిసింది.

సంక్షిప్త సమాచారం

13న పెన్షన్‌దారుల మహా గర్జన

నేరేడుచర్ల : దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఆగస్టు 13వ తేదీన నిర్వహించబోయే చేయూత పెన్షన్‌దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చింత సతీష్ కోరారు. శనివారం నేరేడుచర్లలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవెల్లి అరుణ్ అధ్యక్షతన జరిగిన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులు సభకు భారీగా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పిరెల్లి బాబు, రాష్ట్ర నేత మహ్మద్, లక్ష్మణ్‌రావు, వెంకటయ్య, ప్రదీప్, గోపి, శివ, అబ్బాస్, వేణు, సతీష్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

సత్యనారాయణరెడ్డికి నివాళి

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సత్యనారాయణరెడ్డి (70) గత కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. శనివారం గ్రామంలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ బందారపు మల్లికార్జున్, బోళ్ల వీరారెడ్డి, తుమ్మేటి వెంకట్రామిరెడ్డి, అలుగుబల్లి జైపాల్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ఎస్‌కె.రహీం, పత్తిపాక జనార్దన్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. నాసా స్పేస్ కాంటెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంజనీరింగ్ రాజశేఖర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన బ్యాండ్ మేస్త్రి కొమ్ము బాలరాజు ఇటీవల మృతి చెందారు. శనివారం ఆయన కుటుంబాన్ని నియోజకవర్గ బ్యాండ్ మేళం సంఘ సభ్యులు పరామర్శించి రూ.5 వేల నగదు, క్వింటా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మేస్త్రి బాలరాజు, సభ్యులు గురవయ్య శ్రీను, అంజి, నాగార్జున, నర్సింహారావు, కనకయ్య, వీరభద్రం, నజీర్, రహీం, అయ్యప్ప, శ్రవణ్, శంబయ్య, సృజన, ఏసు, బాబురావు, యోహాన్, డేవిడ్, కమల, కొమ్ము మధు, మౌనిక, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం శివారులో గల స్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం పట్టణానికి చెందిన దారం వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం సతీమణి విజయ, కుమారుడు శ్యామ్–మౌనిక దంపతులు అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు.

వృద్ధాశ్రమంలో..

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శనివారం కోదాడ మండలం కాపుగల్లుకు చెందిన మందలపు చినసుబ్బారావు – నాగమణి దంపతుల కుమార్తె మందలపు దేవకి పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ వ్యవస్థాపకురాలు నాగిరెడ్డి విజయమ్మ, జ్యోతి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.